## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:126 | సోమవారం.డిసెంబర్ 01, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది: మోదీ

- పరిశోధన రంగంలో భారత్ వేగంగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
- యువత తమ శక్తి, సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.
- మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని ప్రశంసించారు.
- గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సేవా రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరిచారు.
- స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటివి 'వికసిత్ భారత్' కలను సాకారం చేస్తాయని తెలిపారు.



దిల్లీ: పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందన్నారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు.

పేజి 2లో

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

- భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు వినియోగిస్తున్న ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ప్రకటించింది.
- దేశంలో ఉన్న మొత్తం 338 ఏ320 విమానాల్లో.. ప్రస్తుతం విధుల్లో ఉన్న 323 విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పూర్తయ్యింది.



2లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై కొత్త ఎఫ్ఐఆర్



దిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసు లో దిల్లీ ఈవోడబ్ల్యూ కాంగ్రెస్ అగ్రనేతలపై సహా మరికొందరిపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పేజి 2లో

## 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ



ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) గడువును 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మరో ఏడు రోజులు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకొంది. ఓటర్లు తమ పేర్లను ఎలక్టోరల్ రోల్స్‌లో తనిఖీ చేసుకొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొంది. పేజి 2లో

## మూడు జిల్లాలకు రెడ్ ఎలర్ట్



2లో

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న దిత్వా తుపాను
- పలు జిల్లాలకు భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన

## నిరంతరం ప్రజల్లో ఉంటేనే మంచి నేతలుగా రాణిస్తారు: చంద్రబాబు



అమరావతి: పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో నేతలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. "నిరంతరం ప్రజల్లో ఉంటేనే మంచి నేతలుగా రాణిస్తారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలి. పింఛన్ల పంపిణీని నేతలందరూ పేదల సేవగా భావించాలి. ఈ కార్యక్రమంలో నేతల భాగస్వామ్యం 25 వేలకు చేరింది" అని చంద్రబాబు తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహా సభలు.. ఒడిశా గవర్నర్ హరిబాబుకు ఆహ్వానం




2లో

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం



- ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేయనున్నారు.
- విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తారు.
- హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తారు.

హుస్నాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3న హుస్నాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం..

పేజి 2లో

## నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్




2లో

## 'మా ఓటు అమ్మబడదు'.. సిద్దిపేట జిల్లాలో యువకుల వినూత్న ప్రచారం



2లో

# నస్తీపూర్ గ్రామంలో కాలుష్య భయం -ప్రజలు తీవ్ర ఆందోళనలో




**సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, నవంబర్ 30 :**




నస్తీపూర్ గ్రామంలో ఒక కంపెనీ నుండి వెలువడుతున్న మలినాలు, ప్లాస్టిక్ కవర్లు, రసాయన వ్యర్థాలు గ్రామమంతా వ్యాపించి తీవ్ర కాలుష్యానికి కారణమవుతున్నాయి. ప్లాస్టిక్ చెత్త, కలుషిత నీరు, దుర్వాసన కారణంగా చిన్నపిల్లలు నుంచి పెద్దవారివరకు అందరూ ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తుల ప్రకారం, కంపెనీ వారు ప్లాస్టిక్ కవర్లు మరియు రసాయన మలినాలను బయటకు పారబోస్తూ పర్యావరణాన్ని తీవ్రంగా కలుషితం చేస్తున్నారు. దీనివల్ల దోమల బెడద, దుర్వాసన, చర్మ వ్యాధులు, శ్వాస సంబంధిత సమస్యలు పెరుగుతున్నట్టు వారు తెలిపారు.




అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు వచ్చి చూసి వెళ్లిపోతున్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకీ కాలుష్యం పెరుగుతుండటంతో గ్రామస్తులు మరింతగా ఆందోళన చెందుతున్నారు."ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని మా గ్రామాన్ని ఈ ప్రమాదకర కాలుష్యం నుంచి కాపాడాలి" అని నస్తీపూర్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ

**మొదటి పేజీ తరువాయి**

ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయి. కొత్తగా ప్రకటించిన మార్పుల ప్రకారం ఎన్యూమరేషన్ ప్రక్రియ గడవు డిసెంబర్ 4 నుంచి డిసెంబర్ 11వ తేదీకి మారింది. ఇక రేషనలైజేషన్, రీ ఆరేంజ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్స్ గడువు డిసెంబర్ 11గా ఉంది. ఇక కంట్రోల్ టేబుల్ అప్‌డేషన్, డ్రాఫ్ట్ రోల్‌ను సిద్ధం చేసే ప్రక్రియ డిసెంబర్ 12–15 వరకు జరగనుంది. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ డిసెంబర్ 16వ తేదీన జరగనుంది. ఇక క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16– 2026 జనవరి 15వ తేదీ వరకు సమయం ఇచ్చింది. ఇక నోటీస్ ఫేజ్‌ను డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7గా నిర్ణయించింది.

## ప్రపంచ తెలుగు మహా సభలు..

## ఒడిశా గవర్నర్ హరిబాబుకు ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి**

భువనేశ్వర్: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5 వరకు గుంటూరులో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొనాలని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబుకు నిర్వాహకులు ఆహ్వానపత్రిక అందజేశారు. భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆయన్ను కలిశారు. అమరావతి శ్రీ సత్య సాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదికపై జనవరి 3న సాయంత్రం నిర్వహించే "పూర్ణ కుంభ పురస్కార సభ"కు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. తమ ఆహ్వానానికి ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని గజల్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. 'తెలుగు మాట ప్రతి నోట' అనే మహా సంకల్పంతో ప్రజలందరూ పయనించాల్సిన అవసరం ఉందని గవర్నర్ హరిబాబు అభిప్రాయపడ్డారన్నారు.

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

"సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు ఇస్తాం. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నాం. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తాం. హుస్నాబాద్‌లో రింగురోడ్డు, కబడ్డీ అకాడమీ, తాగునీటి సౌకర్యం, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్, మార్కెట్‌యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా సీఎంను కోరనున్నాం. ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలి"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



హైదరాబాద్: తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టుల కోసం డిసెంబర్ 8 నుంచి 29వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనుంది. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 29న రాత్రి 11.59గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. నియామక పరీక్ష తేదీలు, సమయం, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత పరీక్ష కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని త్వరలోనే హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అందువల్ల అభ్యర్థులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని సూచించారు.

# ప్రేమించిన అమ్మాయి దక్కలేదని.. ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



కుత్బుల్లాపూర్: ప్రేమించిన అమ్మాయి మరో వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఇంజినీరింగ్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా పొత్తూరు ప్రాంతానికి చెందిన దంపతులు ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. వారి కుమారుడు నగరంలోని ఓ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతడు ప్రేమించిన అమ్మాయికి ఆరు నెలల క్రితం ఆమెకు వివాహమైపోవడంతో అప్పటి నుంచి ముభావంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: నగరంలోని నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పాల్గొన్నారు. ఏక్ నయా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3%ఖ, 5ఖ% రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ నగేశ్ భీమపాక మాట్లాడారు. "మీ పేరు ఒకసారి ఎఫ్ఐఆర్‌లో నమోదైతే మీ బంగారు భవిష్యత్ నాశనం అవుతుంది. భవిష్యత్ బంగారుమయం చేసుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరం ఉండాలి. డ్రగ్స్ పెడ్లర్‌గా యువతను మార్చడమే లక్ష్యంగా కొన్ని ముఠాలు ఉంటాయి. యువత వాటి బారిన పడొద్దు. మెడిటేషన్ చేస్తే అన్ని డ్రగ్స్‌ను మించిన కిక్ ఉంటుంది. చిన్నపిల్లలకు కూడా డ్రగ్స్ అలవాటు చేస్తున్న వారిని చూస్తే ఆందోళన కలుగుతోంది. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు.

## 'మా ఓటు అమ్మబడదు'.. సిద్దిపేట జిల్లాలో యువకుల వినూత్న ప్రచారం

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటు అమ్మొద్దు.. ఓటు కొనద్దు.. అంటూ కొందరు యువకులు చేస్తున్న ప్రచారం స్థానికంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల వేళ యువత వారి ఇంటి ముందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. 'ఓటు.. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు, ఆ ఓటుని మేము అమ్ముకోము. మా ఓటు విలువైనది.. అమ్మబడదు" అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఓటు విలువను ప్రజలకు తెలియజేసేందుకే ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని యువకులు తెలిపారు. గ్రామంలో సర్పంచి అభ్యర్థులు ఎవరైనా డబ్బులు, మద్యం ఇస్తే తమ కుటుంబ సభ్యులు ఎవరూ తీసుకోరని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఇస్తున్నారని తెలిస్తే వారిని కూడా అడ్డుకుంటామని చెబుతున్నారు. ఓటును అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతామని, రాబోయే ఐదేళ్లు గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. విద్యావేత్తలు, రాజకీయ అనుభవం కలిగిన వారు, యువతకు గ్రామ సర్పంచిగా అవకాశం కల్పిస్తామని తెలిపారు.

# మూడు జిల్లాలకు రెడ్ ఎలర్ట్

**మొదటి పేజీ తరువాయి**



విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుపాను కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు వాతావరణ విభాగం రెడ్ ఎలర్ట్ జారీ చేసింది. శనివారం మధ్యాహ్నానికి కరైకల్‌కు ఆగ్నేయంగా 120 కిలోమీటర్లు, పుదుచ్చేరికి దక్షిణ–ఆగ్నేయంగా 220, చెన్నైకి దక్షిణంగా 330 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర–వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం ఉదయానికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరువగా రానుందని ఐఎండీ పేర్కొంది. తుపాను ఉత్తర–వాయవ్య దిశగా కదిలే క్రమంలో ఆదివారం తెల్లవారుజామకు తమిళనాడు– పుదుచ్చేరి తీరానికి 60 కి.మీ., సాయంత్రానికి 25 కి.మీ. సమీపానికి రానుంది. ఇది తీరం దాటే అవకాశం లేదని, తీరం వెంబడి కదులుతూ సముద్రంలోనే బలహీనపడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం వరకు తుపాను తీవ్రత కొనసాగి, తర్వాత వాయుగుండంగా బలహీనపడుతుందని అంచనా వేస్తున్నారు.

**పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు**

తుపాను ప్రభావంతో రాబోయే మూడు రోజులూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం.. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు, ప్రకాశం, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. సోమవారం.. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మంగళవారం.. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడొచ్చని, తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 80 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీయొచ్చని పేర్కొంది.

**పోర్టులకు హెచ్చరికలు**

సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. కృష్ణపట్నం పోర్టుకు మూడో నంబరు, విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులకు రెండో నంబరు హెచ్చరికలను కొనసాగిస్తున్నారు.

# పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది: మోదీ

**మొదటి పేజీ తరువాయి**

గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని.. మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని అన్నారు.

స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని వ్యాఖ్యానించారు. కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందన్నారు. అందులో అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారన్నారు. వాటికి జీపీఎస్ మద్దతు లేకపోవడం వల్ల డ్రోన్లు నేలకూలుతున్నప్పటికీ.. పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు. యువతలో ఉన్న ఇటువంటి గొప్ప సంకల్ప బలమే దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చేందుకు తోడ్పడుతుందన్నారు.

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

**మొదటి పేజీ తరువాయి**

భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ఆదివారం వెల్లడించింది. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. భారత్ ఎయిర్ బస్‌కు చెందిన ఏ320 రకం 338 విమానాలను వినియోగిస్తోంది. ఇవి ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద ఉన్నాయి. వీటిల్లో 323 మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉండగా.. ఆరు మెయింటెనెన్స్‌లో ఉన్నాయి. మరో తొమ్మిది విమానాలకు ఎటువంటి అప్‌గ్రేడ్ అవసరంలేదని డీజీసీఏ అధికారులు తెలిపారు.

సూర్యుడి వేడి కారణంగా ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతింటున్నాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ బ్లూ ఏ320 అనే విమానానికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ పేర్కొంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6 వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వర్ అప్‌గ్రెడేషన్ అవసరమని పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి.

# నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై కొత్త ఎఫ్ఐఆర్

**మొదటి పేజీ తరువాయి**



ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. వీరందరూ కుట్రపూరితంగా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆసులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది. కాగా మోతీలాల్ వోరా 2020లో మృతిచెందగా.. ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు.

నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకోగా.. రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా రూ.50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు అభియోగపత్రంలో ఈడీ పేర్కొంది. ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయిస్తామని, పదవులకు ఎంపికచేస్తామని, వ్యాపారాలకు రక్షణ కల్పిస్తామంటూ వివిధ వ్యక్తుల నుంచి పార్టీ సీనియర్ నేతల ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని తెలిపింది.



# మానవసేవే మాధవసేవ పేదవారి కష్టాలలో తోడుండడమే మానవతా లక్ష్యం

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ నవంబర్ 30

మానవ సేవే మాధవ సేవ పేదవాడి కష్టం లో తోడుండి ప్రతి కన్నీటి బొట్టును నిలువరించడమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని మానవతా మండల అధ్యక్షుడు తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కీరెడ్డిపల్లె మండల పరిధిలోని అనంతపురం గ్రామపంచాయతీ వడ్డేపల్లిలో మానవత నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మానవత చైర్మన్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచితంగా బాడీ ఫ్రీజర్లు, శాంతి రథాలు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, విద్యార్థులకు నైతిక విలువలు పైన అవగాహన సదస్సులు, నిరుపేద కుటుంబాలకు



ఆర్థిక సాయం లాంటి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను మానవతా స్వచ్ఛంద సంస్థ అందిస్తోందన్నారు. కాబట్టి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలో సభ్యత్వం సంవత్సరానికి కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉండడం తెలిసి మానవత సభ్యులు



స్పందించి వారికి రక్తాన్ని అందించే కార్యక్రమం కూడా చేస్తున్నారు, గ్రామస్తులు మానవతా చేసే సేవలకు, కార్యక్రమాల పై హర్షం వ్యక్తం చేశారు.

సమావేశ అనంతరం అధ్యక్షులు తిమ్మిరెడ్డి ఉమాపతిరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, కన్వీనర్ శివయ్య, కోశాధికారి రవిశంకర్, ఉపాధ్యక్షుడు పకీరయ్య, డైరెక్టర్ రామాంజనేయులు జనార్ధన, నరహరి, మల్లికార్జున, గంగాధర, రామ్మోహన, మునాకర, హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లా నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి

రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 30

రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా నిర్ణయించినందుకు మంత్రివర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.. ప్రత్యేకంగా, రాష్ట్ర పురోగతికి వినూత్న విధానాలతో సేవలందిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు కి రాయచోటి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా ఏర్పాటు నిర్ణయం స్థానికుల దీర్ఘకాల డిమాండ్‌ను



నెరవేర్చడమే కాకుండా, మరింత వేగవంతమైన పరిపాలనకు దోహదం చేస్తుందని అభిప్రాయపడుతున్నారు.

నూతన జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి, సంక్షేమం మరింత ప్రజలకు చేరువయ్యేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశగా నిలుస్తున్నాయని, రాయచోటిని కేంద్రంగా చేసుకుని రానున్న రోజుల్లో మరింత పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవలందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

## ఛలో విజయవాడ డిసెంబరు 3న జరిగే అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల ఆవేదన యాత్ర ను జయప్రదం చేయండి : వి.మధుసూదనరావు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నవంబర్ 30

3.11.2025 అనగా బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నా చౌక్ వరకు ఆవేదన యాత్ర ప్రారంభమవుతుంది. యాత్ర అనంతరం ధర్నా చౌక్ వద్ద ఆవేదన దీక్షలు కొనసాగుతాయి. అగ్రిగోల్డ్ కంపెనీ 8 రాష్ట్రాలలో 32 లక్షల మంది డిపాజిటర్లను, ఏజెంట్లను నిలువు దోపిడీ చేసి నేటికి 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని జనవరి 4, 2026 కు 12సం.లు కానున్నది. మన రాష్ట్రంలో 19లక్షల 52వేల మంది నుండి 3,986 కోట్లరూపాయలను కొల్లగొట్టగా సుమారు 600 మంది పై చిలుకు ఆత్మహత్యలకు, గుండెపోటులకు, మనోవేదనలకు గురై నిలువునా ప్రాణాలు పోగొట్టుకున్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకత్వం,



సిపిఐ పార్టీ అండదండలతో, వారి సహాయ సహకారాలతో, ప్రభుత్వంతో ఎన్నో నిరంతర పోరాటాలు, ఉద్యమాలు ఫలితంగా 20 వేల రూపాయల లోపు ఉన్న10 లక్షల 43 వేల మందికి 906 కోట్ల రూపాయలను పైగా డిపాజిటర్లకు తిరిగి ఇప్పించగలిగింది మరియు 142 మంది చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్గ్రేషియాను ఇప్పించిన ఘన చరిత్ర. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐ.టి, విద్యాశాఖ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు పలు సందర్భాలలో స్పష్టమైన హామీలు ఇచ్చినా నేడు తగినంత బాధ్యతతో అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారానికి పూనుకోనందున, తీవ్ర కాలయాపన జరుగుతున్నందున, ఈ ఆవేదన దీక్షలను జరుపుటకు రాష్ట్ర అసోసియేషన్ పిలుపునిచ్చింది. కావున జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామాల అగ్రిగోల్డ్ బాధితులందరూ ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ %డ%ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి వి.మధుసూదనరావు కోరుతున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త మృతి దేహానికి నివాళులర్పించి..

### మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సీనియర్ నేత పంగులూరి. అంజయ్య

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 30



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త చల్లా అంజయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. టిడిపి కార్యకర్త మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి. అంజయ్య మట్టి ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతిదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అండగా ఉంటారని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

## రేపు మావోయిస్టుల బంద్ ఏజెన్సీలో హై అలర్ట్



జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్ 30

ఈ నెల 18, 19 తేదీల్లో మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లతో హిడ్మాతో పాటు మృతి చెందిన పలువురు మావోయిస్టులుఈ నెల 30న బంద్ కు పిలుపు ఇచ్చిన మావోయిస్టులుదీంతో అప్రమత్తమైన పోలీసు శాఖప్రజాప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించవద్దని సూచనఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులుమావోయిస్టుల బంద్ నేపథ్యంలో భద్రాచలం పాడేరు గుత్తేడు వై రామవరం తదితర లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోనున్న ఆర్టీసీ బస్ సేవలు.

## డిసెంబర్ 4న దాచేపల్లి జరిగే సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి : సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు



జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, నవంబర్ 30

నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఎన్ఎస్పి శాఖ సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన దాచేపల్లి సిపిఐ జనులబడి సమావేశం జరుగుతుందని ఆ సమావేశం జయప్రదం చేయాలని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి. ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు అక్కినేని వనజ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తు కార్యక్రమం రూపొందించేందుకు అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవం జయప్రదం జయప్రదం కోసం జరిగే సమావేశంలో సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సిపిఎస్ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య సిపిఐ నాయకులు జరీనా, సూరి నాయుడు, రాము, రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 30 ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి ఆదివారం ఉదయం కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామం వాస్తవ్యులు కె నాగరాజు దంపతులు 1,01,116/-రూపాయలు ఆలయ కార్యాలయంలో కెనరా బ్యాంక్ చెక్ ద్వారా జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ నటరాజు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## నిమ్మనపల్లె వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 30

లక్కిరెడ్డి పల్లె మండలం పందిళ్ళ పల్లె పంచాయతీ ఆదివారం కొక్కంటి వాండ్ల పల్లె కు చెందిన నిమ్మన పల్లె బాలకృష్ణ రెడ్డి కుమారుడు బాబు రెడ్డి ,కమలాపురం పుత్తా మధుసూదన్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి నిశ్చితార్థంకు కమలాపురం అమరావతి కళ్యాణ మండపం నందు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియచేసిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,నియోజవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్,బడుగు వాసు,చిర్ల సుధాకర్ యాదవ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,దండే శ్రీనివాసులు జె కె టైలర్, తదితరులు పాల్గొన్నారు

# స్వేచ్ఛ సమానత్వం సోదరభావం పెంపొందించడానికి ఎంతో కృషి చేసిన అంబేద్కర్

**భారతదేశంలో ఉన్న సంబండ వర్గాల కోసం ఆలోచించిన వ్యక్తి అంబేద్కర్**

**చెవిటోళ్ల కృష్ణ (అసిస్టెంట్ ఫైనాన్స్,పవర్ గ్రిడ్,ఘట్కేసర్)**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.30)





జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 242వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా చెవిటోళ్ల కృష్ణ (అసిస్టెంట్ ఫైనాన్స్,పవర్ గ్రిడ్,ఘట్కేసర్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.చెవిటోళ్ల కృష్ణ మాట్లాడుతూ స్వేచ్ఛ,సమానత్వం,సోదరభావం పెంపొందించటానికి ఎంతో కృషి చేసారు.బాబాసాహెబ్ అంబెద్కర్. అంబెద్కర్ ఒక వర్గం కోసం ఆలోచించలేదు.భారతదేశంలో ఉన్న సంబండ వర్గాలకోసం ఆలోచించిన వ్యక్తి అంబెద్కర్.అంబెద్కర్ కోసం చేసే ప్రతి కార్యక్రమంలో మా సహాయ సహకారాలు అందిస్తాం అని తెలియజేశారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.28 నవంబర్ 2025 నాడు మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవిత ల చరిత్రను విధంగా తెలియజేసారు.ఈ రోజు సూక్తి డి శివ కృష్ణ చెప్పారు.మనిషిని మహోన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని జ్యోతిరావు పూలే మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్(అంబేద్కర్ సంఘం),కే.నర్సింగ్ రావు,కె.సత్యం,మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు,ఎస్ సి సెల్,బిఆర్ఎస్,పార్టీ,పోచారం మున్సిపాలిటీ),చల్లాపురం నారాయణ,ఇ.విష్ణు,బి వెంకటేష్,గంగారాం అంజయ్య,సి.ఆనంద్,బి జశ్వంత్,జె అఖిల్,డి శివ కృష్ణ,జె ప్రవీణ్,డి శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**-షేక్ రియాజ్ అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు**

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.30)





జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో,నీలిమ హాస్పిటల్ (హైదరాబాద్) వారి సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ ఇట్టి హెల్త్ క్యాంప్ లో 500 మంది అర్బన్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు బీపీ షుగర్ థైరాయిడ్ వ్యాధి గ్రస్తులు అందరికీ ఉచితంగా పరీక్షలు చేసి మాత్రలను ఉచితంగా ఇవ్వడం జరిగింది.అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీకి అర్బన్ కాలనీ వాసులకు నీలిమ హాస్పిటల్ వారి సహకారం అందించినందుకు వారికి..కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ క్యాంపుకి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సీఈవో ఆశిష్,భరత్ రెడ్డి.సీనియర్ జర్నలిస్ట్,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్,డా.శేక్.హమీద్ పాశ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోనూరు వేణుగోపాల్,ఎండి గౌస్,ఎండి సోహెల్,కోట సందీప్,ఎండి సాజిద్,నిరంజన్ రెడ్డి,తాళ్లపల్లి హరికుమార్,కే శ్రావణ్,ఎండి సోహెల్,ఆర్ రాము,గణేష్,గోపాల్,సాయి ప్రకాష్,సాయి కుమార్,షేక్ ఫయాజ్,ఎండి నేహాల్,ఎండి అనస్,మరియు నీలిమ హాస్పిటల్ తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయుడికి నేషనల్ టీచర్ ఇన్స్ ప్రెషన్ అవార్డు

**అవార్డు మరింత బాధ్యత ను పెంచింది**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 30 నవంబర్



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లోని బిర్లామందిర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యం లో నేషనల్ టీచర్ ఇన్స్ ప్రెషన్ అవార్డు ఉత్సవం జరిగింది.
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా తాను తయారుచేసిన తెలుగు దర్శిని తో బోధిస్తూ, ఆట,పాటలతో, కథలతో విద్యార్థులు బడికి రావడానికి ఆసక్తిని పెంచుతూ, పాఠశాలకు వస్తున్న ప్రతి విద్యార్థి పుట్టినరోజున ఆ విద్యార్థి చే బడిలో మొక్కను నటిస్తూ,వినూతన కార్యక్రమాలు చేపడుతూ పాఠశాలకు పంపిస్తున్న పిల్లల తల్లి దండ్రుల కు ప్రభుత్వబడిపై నమ్మకం కలిగిస్తూ పనిచేస్తున్నందులకు నేషనల్ టీచర్ ఇన్ స్ప్రెషన్ అవార్డు కు ఎంపిక చేసినట్లు శారదా ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ తెలిపారు.
ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ గుడిమిల్ల బలరాం కు నేషనల్ టీచర్ ఇన్ స్ప్రెషన్ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు వచ్చినందుకుచాలా సంతోషం వ్యక్తం చేస్తూ నాపై ఇంకా బాధ్యత పెరిగిందని పిల్లల సమర్థ్యాలు పెంచడానికి కృషి చేస్తానని గుడిమిల్ల బలరాం తెలిపారు.

# మాజీ సర్పంచ్ కనపర్తి. పద్మమ్మ పార్థవదేహానికి పూలమాలతో నివాళులు

**●మాజీ ఎమ్మెల్సీ/ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్యాల .చెంగల్ రాయులు**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ నవంబర్ 30



ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం చీయ్యవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా సేవలు అందించిన మొలకలపోడు నివాసి కనపర్తి. పద్మమ్మ వారి శ్రీవారు కనపర్తి సుబ్బరాయుడుతో కలిసి గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎన్నో మరువలేని సేవలు అందించారని వారి మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల.చంగల్ రాయులు రైల్వే కోడూరు మండలం చీయ్యవరం గ్రామపంచాయతీ మొలకల పోడు గ్రామం చేరుకొని గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కనపర్తి. పద్మమ్మ పార్థ వ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యము తెలిపి ఎన్నారై లో ఉంటున్న మాజీ సర్పంచ్ కనపర్తి పద్మమ్మ కుమారులు వచ్చి అంత్యక్రియలలో పాల్గొనటకు మాజీ సర్పంచ్ గారి అంత్యక్రియలు సోమవారం ఉదయం 9 గంటల తర్వాత జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు వెంట ఉన్న ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత తనిఖీ అధికారి దేవరపల్లి. సుబ్బరాయుడు తెలిపారు.

# నూతన “టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్” ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 30
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్ లో గల రవితేజ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన “టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్” ను మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... మాచర్ల వంటి ప్రాంతంలో అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయం అని కొనియాడారు.సంతానం లేని దంపతులకు ఇది గొప్ప వరంగా ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు.పేద ప్రజలకు కూడా ఈ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్,. టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి,యెనుముల కేశవరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, వజ్రం నాయక్ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అరట్టు పూజ మహోత్సవ



జగిత్యాల నవంబర్ 30 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా పట్టణంలోని తారకరమ నగర్ 47 మెయిన్ రోడ్డు కాకతీయ కెనాల్ వద్ద భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి ఆరట్టు పూజ మహోత్సవ అయ్యప్ప స్వామి లు అయ్యప్ప దేవాలయం నుండి పాదయాత్రగా కాకతీయ కెనాల్ వద్ద శ్రీ అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి అభిషేకమునకు గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో విచ్చేసి అయ్యప్ప స్వామికీ అభిషేకము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్వాములు, మహిళలు,పెద్దలు,పిల్లలు భక్తులు పాల్గొన్నారు.

## పెట్రోల్ లీక్ అవ్వడం వల్ల కారు పూర్తిగా కాలిపోయింది

జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 30:-



మదనపల్లెలో ఆదివారం ఉదయం ఎరుపురంగు కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ కిందకు దూకేయగా సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారి శివప్ప తన సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని కారులో వస్తున్న మంటలను అదుపు చేశారు. అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కారులో పెట్రోల్ లీక్ అవడంతోనే దగ్ధమైందని అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపారు.

# దిత్వా తుఫాను హెచ్చరిక

- ఒంటిమిట్ట మండలంలో అప్రమత్త చర్యలు
- గ్రామగ్రామాన పర్యటించిన ఎంపీడీవో సుజాతమ్మ
- గంగల చెరువు వద్ద బండ్ పరిశీలన -
- ప్రజలకు ముందస్తు భరోసా

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 30:**
దిత్వా తుఫాను ముప్పు మంటలా మండుతున్న వేళా ప్రభుత్వం కదిలింది – అధికారులు స్పందించారు . ఒంటిమిట్ట మండల పరిధిలో వాతావరణ మార్పులు, బలమైన గాలులు, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో విస్తృత స్థాయి అప్రమత్త పర్యటన జరిగింది. నరసన్నగారి పల్లి, పెన్నా పేరూరు, గంగ పేరూరు, చిన్న కొత్తపల్లి, రాచగుడిపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పర్యటనలో
ఈ ఓ పి ఆర్ డి శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, చెరువు చైర్మన్ కే. వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకులు కే. బొబ్బిలి రాయుడు, క్లస్టర్ కో–కన్వీనర్ కే. సుబ్బరాయుడు, పి. వెంకటేశు, పి. శ్రీనివాసులు, ఎస్. కొండయ్య తదితరులు పాల్గొని అధికార యంత్రాంగానికి తోడ్పడ్డారు.
గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖి – "భయపడొద్దొ జాగ్రత్తపడండి"గ్రామస్తుల మధ్యకు వెళ్లి మాట్లాడిన ఎంపీడీవో సుజాత, "మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం మీ వెంటే ఉంది. కానీ జాగ్రత్త తప్పనిసరి" అని అన్నారు.లోతట్టు ప్రాంతాలు, బలహీన ఇళ్లు, వర్షపు నీరు నిలిచే చోట్లను గుర్తించి, అవసరమైన చోట ముందస్తుగా ఖాళీ చేయాలని, కొన్ని గృహాలను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సూచనలు చేశారు.



డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేని ప్రాంతాల్లో తక్షణమే చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోటు చేసుకుని, గ్రామ సచివాలయాల ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### చిన్న కొత్తపల్లి వద్ద గంగల చెరువు - కీలక పరిశీలన

పర్యటనలో చిన్న కొత్తపల్లి సమీపంలోని గంగల చెరువు ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది.నీటి మట్టం, గట్టు బలం, బండ్‌పై ఏర్పడిన ప్రవాహాన్ని అధికారులు పరిశీలించారు. "కలిసివచ్చిన వర్షం వరమైతేఅదుపు తప్పితే ముప్పే" అని స్పష్టం చేశారు.
బండ్‌పై ఎలాంటి బలహీనత కనిపించినా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని చెరువు చైర్మన్ కే. వెంకటరమణకు సూచించారు.

### చలి గాలుల ముప్పు - మరో ప్రమాదం

తుఫాను కారణంగా మాత్రమే కాకుండా
తీవ్ర చలి గాలుల వల్ల సైతం ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని



ఎంపీడీవో సుజాతమ్మ హెచ్చరించారు.
ప్రజలకు ఇచ్చిన ముఖ్య సూచనలు:
ఉదయం, రాత్రి వేళల్లో అనవసరంగా బయటకు రావద్దు
వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు తప్పనిసరిగా గోరువెచ్చని దుస్తులు ధరించాలి
వేడి నీరు, గోరువెచ్చని ఆహారం తీసుకోవాలి
జలుబు, దగ్గు, జ్వరం ఉంటే వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలి
చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడరాదు
పశువులను చలి గాలుల నుంచి రక్షించేలా గదుల్లో ఉంచాలి
"తుఫాను కంటే ఆ తర్వాత వచ్చే చలి ఇంకా ప్రమాదకరం" అని ఆమె హెచ్చరిక జారీ చేశారు.
ప్రజలే ప్రథమ ప్రాధాన్యం – అధికారులు స్పష్టం
గ్రామస్తుల విన్నపాలను విన్న అనంతరం ఎంపీడీవో సుజాతమ్మ మాట్లాడుతూ – "ప్రజల భద్రతకన్నా మాకు పెద్ద పని లేదని అన్నారు"
అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు హెల్ప్‌లైన్ నెంబర్లు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాల వివరాలను అందజేశారు. తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు మండలాన్ని నిరంతరం పర్యవేక్షిస్తామని అధికారులు స్పష్టం చేశారు.
"విపత్తు వచ్చిన తర్వాత కాదూ
ముందే మేల్కొన్న పాలన – అదే నిజమైన పాలన"
దిత్వా ముప్పు వేళ ఒంటిమిట్ట మండలంలో జరిగిన ఈ ముందస్తు చర్యలు ప్రజల్లో ధైర్యం నింపాయి.

# "ఎన్టీఆర్ భరోసా పెన్షన్" పంపిణీ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 30**



మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు నేడు అనగా 1-12-2025 సోమవారం ఉదయం 6.30 నిమిషాలకుమాచర్ల పట్టణం లో జరిగే "ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ కార్యక్రమం లోటిడిపి క్లస్టర్ ఇంఛార్జ్ లు ,యూనిట్ ఇంఛార్జ్ లు, బూత్ ఇంఛార్జ్ లు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు అందరూ తమ తమ వార్డులో పాల్గొని పెన్షన్లు అందజేయాల్సిందిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కోరుతున్నారు.

# ప్రజల మన్ననలు పొందే విదంగా ప్రజా పంపిణీ వ్యవస్థ :మండ్ల రామాంజనేయులు



**లక్కీరెడ్డిపల్లి. జన సముద్రం న్యూస్ నవంబర్ 30**

ప్రజలు మన్నన లు పొందే విదంగా ప్రజా పంపిణి వ్యవస్థ లో నిత్యావసర సరుకులు బియ్యం, పంచదార, ప్రభుత్వం నిర్ణయిశీచిన ధరలు కు రేషన్ కార్డు దారులతో మర్యాదపూర్వ కంగా నడుచుకుశీటు మండల పరిధి లో 30 రేషన్ షాప్ డీలర్స్ ప్రజలు మన్ననలు పొందు తున్నామని డీలర్స్ ప్రసిడెంట్ మండ్ల రామాంజనేయులు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మండల రామాంజనేయులు మాట్లాడుతూ
65 ఏళ్ల పైబడిన బెడ్ రెస్ట్ తీసుకుంటున్న కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ 26వ తేదీ నుంచి 30 వరకు పంపిణీ చేయడం జరిగిందని ఈరోజు నుండి 15వ తేదీ వరకు రేషన్ డిపోలలో అందుబాటులో ఉండి అర్హులైన కాటుదారులందరికీ బియ్యం చక్కెర ఇతర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు

# కేసరపల్లిలో మన్ కీ బాత్ కార్యక్రమం

**కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం (నవంబర్ 30) :- జన సముద్రం ప్రతినిధి సురేష్**

బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆదేశాల మేరకు, గన్నవరం మండల అధ్యక్షులు నీలం అశోక్ అధ్యక్షతన కేసరపల్లి గ్రామం,155 వ బూత్‌లో మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.,గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యంగా రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఈ సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.





ఈ విధమైన కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో రాజకీయ చైతన్యం పెరుగుతుందని,బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఇది దోహదం చేస్తుందని నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ఎస్.సి మోర్చ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేదూరి శేషుబాబు,మండల వైస్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మి,మండల ఉపాధ్యక్షులు మోతే దుర్గారావు,ఆత్మ నిర్భర్ భారత్ మండల కన్వీనర్ పాము సిద్దు,కేసరపల్లి బీజేపీ గ్రామ అధ్యక్షులు కొల్లి శ్రీనివాస్,గ్రామ జనరల్ సెక్రటరీ జాస్తి కిరణ్,సీనియర్ నాయకులు వి.సోములు,మండల జనరల్ సెక్రటరీ అబ్బూరి జాన్, కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లిలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన మైనార్టీ నాయకులు

పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ SMD షఫీ నాయక్





**లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ నవంబర్ 30**
లక్కిరెడ్డి పల్లె మండలం నామాల గుట్ట అయ్యప్ప స్వామి గుడి నందు మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కు అన్నదానం చేసి ముస్లిం,మైనార్టీ సభ్యులు మత సామరస్యాన్ని చాటారు పూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పస్వాములకు బిచ్చ వడించి సాములతో కలిసి సహబంక్తి భోజనాలు చేసారుఈ కార్యక్రమంలో రెడ్డి భాష, ఫక్రుద్దీన్ ( అందగాడు), పటాన్ సాధువుల ఖాన్, రిజ్వాన్ ,అలీముల్లా, హాపీ సాబ్ ,అజిబుల్లా హాఫీ సాబ్, సలీం, దర్బార్ , సాబిట్, అమీర్ భాష, ముక్తార్ అహ్మద్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు

## ఎర్రకోట నిందితులకు 10 రోజుల కస్టడీ



**నిందితులను కోర్టుకు తీసుకొస్తున్న పోలీసులు**

దిల్లీ: ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు వైద్యులు, ఒక మత ప్రచారకుడిని దిల్లీ హైకోర్టు 10 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది. వైద్యులు ముజమ్మిల్ గనయీ, ఆదిల్ రాథర్, షాహీనా సయీద్, మత ప్రచారకుడు మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్‌లను శనివారం జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) దిల్లీ హైకోర్టులో ప్రవేశపెట్టగా... ప్రిన్సిపల్, సెషన్స్ న్యాయమూర్తి జస్టిస్ అంజు బజాజ్ చందనా నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఈ కేసులో ఎన్ఐఏ ఇప్పటివరకు ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. మరోవైపు పేలుడు కేసుకు కేంద్రంగా మారిన అల్ ఫలా యూనివర్సిటీలో తాజాగా అధికారులు సోదాలు చేశారు. కీలక నిందితురాలైన షాహీనా సయీద్ ఉన్న గదిలో దాదాపు రూ.18 లక్షల నగదు దొరికినట్లు పలు జాతీయ మీడియాలు కథనాలు ప్రచురించాయి. ఈ నగదు మొత్తాన్ని 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్' కార్యకలాపాల కోసం ఉపయోగించేందుకే దాచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఈ క్రమంలో షాహీనా ఎవరెవరిని సంప్రదించిందనే అంశంపైనా దృష్టిసారించారు. తద్వారా ఈ పూర్తి ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు యత్నిస్తున్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. ఆ ముగ్గురికి సీఎం రేవంత్ ప్రత్యేక ఆహ్వానం



హైదరాబాద్: ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను డిసెంబరు 8, 9వ తేదీల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. అంతర్జాతీయ, జాతీయ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ పారిశ్రామిక, ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించనుంది. ఇందుకోసం ఆహ్వాన కమిటీని ప్రభుత్వం నియమించనుంది. ఈ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తారు. ఎవరిని ఆహ్వానించారు.. ఎవరు ఆహ్వానించారు.. వారి రాకను నిర్ధారించడం, వచ్చే వారికి తగిన వసతులు కల్పించడంతో పాటు వారికి లైజనింగ్ చేసేందుకు ఉన్నతాధికారుల నియామకం వంటి అంశాలను పొందుపర్చనున్నారు. ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు. ఆహ్వానాలకు సంబంధించి వివరాలను డ్యాష్‌బోర్డ్ ద్వారా సీఎం పర్యవేక్షించనున్నారు. వివిధ రంగాలకు సంబంధించి ఇప్పటికే 4,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపామని.. అందులో వెయ్యి మంది ఇప్పటికే తమ రాకను నిర్ధారించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

# జైలర్ 2.. బాలకృష్ణ స్థానంలోకి ఈ హీరో!




ముత్తువేల్ పాండియన్ పాత్రలో మరోసారి రజనీకాంత్ సందడి చేయనున్న విషయం తెలిసిందే. 'జైలర్'లో ఆ పాత్రతోనే ఆయన సందడి చేసి ఘన విజయాన్ని అందుకున్నారు. దీనికి కొనసాగింపుగా ప్రస్తుతం 'జైలర్ 2' రూపుదిద్దుకుంటోంది. ఇప్పుడీ సీక్వెల్‌కు సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ప్రచారంలో ఉంది. 'జైలర్'లో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. దీని సీక్వెల్‌లో బాలకృష్ణ కనిపించనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పుడు బాలయ్య స్థానంలో మరో హీరో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.

కోలీవుడ్ హీరో విజయ్‌సేతుపతి 'జైలర్ 2'లో కనిపించనున్నారట. అధికారిక ప్రకటన వెలువడలేదు కానీ, వార్త మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

'జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. దీంతో దీని సీక్వెల్‌లో ఈ అగ్రకథానాయకుడు కనిపిస్తారని అందరూ అనుకున్నారు. కానీ, ఇప్పుడు తెరపైకి విజయ్‌సేతుపతి పేరు రావడం గమనార్హం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

# వేసవిలో శ్రీలీల ప్రేమ కబుర్లు

తన స్టెప్పులతో యువతను విశేషంగా ఆకట్టుకునే శ్రీలీల.. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రొమాంటిక్ డ్రామాకు అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే తెరపైకి రావాల్సిన ఈ సినిమా కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదా పడింది. ఇప్పుడు దీన్ని వచ్చే ఏడాది వేసవి సందర్భంగా మే 1న థియేటర్లలోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. భావోద్వేగాలు, సంగీతమే ప్రధాన ఆకర్షణగా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో ఓ ప్రముఖ సంగీత దర్శకుడు అతిథి పాత్రలో మెరవనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకు 'తూ మేరి జిందగీ హై' అనే పరిశీలనలో ఉంది. మరి దక్షిణాదిలో కుర్రకారుని ఉర్రూతలూగిస్తోన్న శ్రీలీల.. కార్తిక్‌తో కలిసి బాలీవుడ్ ప్రేక్షకులకు ఎలాంటి ప్రేమకబుర్లు చెప్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# పెద్ది పోరాట ఘట్టం


రామ్‌చరణ్

'పెద్ది'గా ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ భారీ యాక్షన్ షెడ్యూల్‌ను ప్రారంభించుకున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. చరణ్.. ఇతర కీలక ఫైటర్లపై తెరకెక్కిస్తున్న ఈ పోరాట ఘట్టంలో శివ రాజ్‌కుమార్ కూడా పాల్గొంటున్నట్లు తెలిపింది. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ తండ్రి.. ప్రముఖ స్టంట్ డైరెక్టర్ షామ్ కౌశల్ ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. నవకాంత్ స్టంట్ మాస్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ అవినాశ్ కొల్లా సిద్ధం చేసిన భారీ సెట్‌లో ఈ ఫైట్ రూపొందుతోంది. ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచే పోరాట ఘట్టం ఇదని.. అందుకే దీనికోసం షామ్ కౌశల్‌ను రంగంలోకి దించినట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. క్రీడా నేపథ్య అంశాలతో ముడిపడిన ఈ యాక్షన్ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న రానుంది.

# వి.శాంతారామ్ బయోపిక్‌లో తమన్నా?

దక్షిణాదితో పాటు.. ఇటు ఉత్తరాదిలోనూ వరుస అవకాశాలను అందుకుంటూ జోరుమీదుంది అందాల తార తమన్నా. ఆకట్టుకునే నటన, కుర్రకారుని ఉర్రూతలూగించే ప్రత్యేక పాటలతో బిజీగా ఉన్న ఈ భామ ఖాతాలోకి ఇప్పుడు మరో ప్రాజెక్టు చేరినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ యువ కథానాయకుడు సిద్ధాంత్ చతుర్వేది.. ప్రముఖ దర్శకుడు, నటుడు వి.శాంతారామ్ బయోపిక్‌లో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. అభిజీత్ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పుడిందులో కథానాయికగా తమన్నాని ఎంపిక చేశారట. ఈ మధ్య కాలంలో ఆమె పోషించిన పాత్రల్ని దృష్టిలో పెట్టుకొని.. ఈ బయోపిక్‌లో తమన్నా అయితేనే సరిగ్గా సరిపోతుందని చిత్రబృందం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల్ని త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం.



# సినిమాపై బాలకృష్ణకు ఉన్న ప్రేమ నాకప్పుడే అర్థమైంది!

"నేను కథ వినకుండా అంగీకారం తెలిపిన తొలి చిత్రం 'అఖండ 2" అన్నారు నటుడు ఆది పినిశెట్టి. ఇందులో తాను పోషించిన ప్రతినాయక పాత్ర చాలా కొత్తగా ఉంటుందని చెప్పారు. విజయవంతమైన 'అఖండ' సినిమాకి కొనసాగింపుగా నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయికలో రూపొందిన పాన్ ఇండియా చిత్రమే 'అఖండ 2: తాండవం'. ఇది డిసెంబరు 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు ఆది పినిశెట్టి.

"నేను బోయపాటి దర్శకత్వంలో 'సరైనోడు' చిత్రంలో వైరం ధనుష్ అనే పాత్ర పోషించాను. కానీ, అందులో పాత్రకు 'అఖండ 2'లో చేసిన ప్రతినాయక పాత్రకు చాలా తేడా ఉంటుంది. ఈతరహా పాత్ర చేయడం నాకూ కొత్తే. ఎందుకంటే ఇదివరకెప్పుడూ నేనిలా మంత్రతంత్రాల చుట్టూ తిరిగే పాత్రలు చేయలేదు. అందుకే దీనికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందా? అని నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా".

"'అఖండ' కంటే 'అఖండ 2'లో రెట్టింపు హై మూమెంట్స్ ఉంటాయి. బాలకృష్ణ యాక్షన్, బోయపాటి మేకింగ్, తమన్ సంగీతం.. ఎలివేషన్స్‌ను చూస్తే పదివేల వాట్స్ కరెంట్ షాక్ కొట్టినట్లుగా ఉంటుంది. అందరూ ఆశ్చర్యపోయేలా



చేసే ఎన్నో అంశాల్ని దీంట్లో చూపించనున్నారు. ఈ చిత్రంలో పోరాట ఘట్టాలు చాలా భారీగా ఉంటాయి. దీంట్లోని ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను ఎండాకాలంలో 15రోజుల పాటు నిర్విరామంగా చేశాం. మధ్యాహ్నం వరకు చాలా మంది ఎండదెబ్బకు పడిపోయారు. కానీ, బాలకృష్ణ మాత్రం ఎండలో అలాగే నిల్చుండేవారు. కనీసం గొడుగు కూడా పట్టుకోనిచ్చేవారు కాదు. సినిమా పట్ల ఆయనకు ఉండే ప్రేమ, పిచ్చి నాకు అప్పుడే అర్థమైంది".

"బోయపాటి ఈ సినిమా గురించి అడిగినప్పుడు 'బాలయ్యకి ఎదురుగా అంటే సరిపోతానా?' అని మాత్రమే అడిగాను. కథ కూడా వినలేదు. సెట్‌లోకి వెళ్లాకే ఈ చిత్ర కథ, వాతావరణం తెలిసింది. నిజానికి దీంట్లో నా పాత్ర గురించి తొలిసారి విన్నప్పుడు కాస్త గందరగోళానికి గురయ్యా. వైరం ధనుష్ లాంటి పాత్రను సొంతంగా ఊహించుకుని చేసేయొచ్చు. కానీ, ఇందులో చేసిన పాత్ర ఓ ప్రయోగం లాంటిదే. చాలా లుక్ టెస్ట్‌ల తర్వాత ప్రస్తుతం సినిమాలో చూస్తున్న నా లుక్ ఫైనల్ అయ్యింది".

"మా నాన్న బాలకృష్ణతో పని చేశారు. ఆయన ముక్కుసూటి మనిషి అని నాన్న నాతో చెప్పేవారు. అలాంటి క్వాలిటీ చాలా అరుదుగా ఉంటుంది. తన గురించి బయట చాలా వింటుంటాం. కానీ, సెట్‌లో ఆయన ఎనర్జీ వేరేలా ఉంటుంది. బాలయ్య సెట్‌లో ఉంటే పాజిటివ్ వైబ్స్ కనిపిస్తాయి. నటనలో ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. ప్రస్తుతం నేను హీరోగా 'థండర్' అనే క్రీడా నేపథ్య చిత్రం చేస్తున్నా. 'మరకతమణి' సీక్వెల్ చేస్తున్నా. కార్తితో కలిసి 'మార్షల్' సినిమాలో నటిస్తున్నా".

# నువ్వు ఉన్న చోటే నా ఆనందం

"నా దారులన్నీ నీవే.. నువ్వు ఉన్న చోటే నా ఆనందం" అంటూ తన ప్రియురాలి కోసం ప్రేమ పాటలు పాడుతున్నారు బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్. ఇదంతా ఆయన నటించిన 'ధురంధర్' సినిమా కోసమే. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సరసన సారా అర్జున్ నటించింది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. వచ్చే నెల 5న రాబోతుందీ చిత్రం. ఈ నేపథ్యంలోనే 'గెహ్రా హువా..' అంటూ సాగే మరో పాటను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో రణ్‌వీర్, సారాల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ ప్రేమగీతాన్ని అర్జిత్ సింగ్ ఆలపించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో ఆర్.మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.


సారా అర్జున్, రణ్‌వీర్ సింగ్